నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 9 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 9, 2023 | MEDAK | పేజీలు : 8 PAGES



సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం





# ఇక స్థానిక సమరం

## సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు

- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు మార్గదర్శకాలు జారీ
- గత పంచాయతీల రిజర్వేషన్ల డేటా సేకరణ
- పాత రిజర్వేషన్లు కొనసాగుతాయా? మారుతాయా?
- ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం 53 రోజులు మాత్రమే
- అన్నీ అనుకున్నట్లు జరిగితే.. జనవరిలోనే పంచాయతీ పోరు

4

**గ్రామ పంచాయతీల ఎన్నికలు** నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్నది. పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు నిర్వహించగా.. అప్పుడు ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1తో ముగుస్తున్నది. ఈమేరకు కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేయాలని ఎన్నికల కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలో 1,615 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో 499, మెదక్ జిల్లాలో 469, సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీలు ఉండగా.. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం కేవలం 53 రోజులు మాత్రమే ఉన్నది. 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక పోలింగ్ ఆఫీసర్.. 201 నుంచి 400 ఓట్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు.. ఓటర్ల సంఖ్య 401 నుంచి 650 ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించాలని సూచించింది. ప్రతి జిల్లాలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేయాలని కలెక్టర్లను ఆదేశించింది.

*– సిద్దిపేట, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*





శుక్రవారం ఉదయం 9 గంటలకు కూడా మెదక్ పట్టణంలో కురుస్తున్న పొగమంచు

# కమ్మేసిన మంచుదుప్పటి

## సూర్యోదయమైనా వీడని పొగమంచు

- ఉదయం తొమ్మిది గంటలైనా తొలగని మంచుతెరలు
- ఇబ్బందులు పడిన వాహనదారులు
- వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

5

**ఉమ్మడి జిల్లాను మంచుదుప్పటి** కప్పేసింది. ఆకాశం నుంచి మేఘాలు దిగివచ్చినట్లుగా మంచు కురిసింది. చల్లని గాలులతో వాతావరణం ఆహ్లాదభరితంగా మారింది. పల్లెల్లో శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలైనా మంచు తెరలు తొలిగిపోలేదు. ఉదయం పనులు చేసుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. రోజురోజుకూ పెరుగుతున్న చలి కారణంగా శ్వాస సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు, చిన్నారులు ఉదయం వేళల్లో బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు.

*– ఉమ్మడి జిల్లా నెట్‌వర్క్, డిసెంబర్ 8*



సిద్దిపేట పట్టణంలో చలికాచుకుంటున్న వృద్ధుడు



సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో నగేశ్

### మత్తు పదార్థాల అక్రమ రవాణాను

# అరికట్టాలి

- సంగారెడ్డి డీఆర్వో నగేశ్
- కలెక్టరేట్‌లో అధికారులతో అత్యవసర సమావేశం

8

**మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను** అరికట్టేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి నగేశ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఎక్సైజ్, అటవీ, వ్యవసాయ, రెవెన్యూ, ట్రాన్స్‌పోర్ట్, విద్యా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గతంలో కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

*– సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 8*

- జిన్నారం మండలం కొడకంచి శివారులో తయారీ కేంద్రం
- దాడులు చేసి సీజ్ చేసిన నార్కోటిక్ అధికారులు, జిన్నారం పోలీసులు
- ఐదుగురు అరెస్టు, ఇద్దరు పరార్
- రూ.70 లక్షలు విలువ గల నార్డాజెపం డ్రగ్స్ స్వాధీనం
- మీడియాతో వెల్లడించిన సంగారెడ్డి ఎస్పీ రూపేశ్

# ₹3 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ తయారీకి వినియోగించిన ముడిపదార్థాలు